మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 9.12.2024

కరీంనగర్ KARIMNAGAR

పేజీలు: 16
Pages: 16

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 164 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD



# కేసీఆర్ దీక్షాఫలం.. కాంగ్రెస్ దగాపర్వం

కాంగ్రెస్ మోసం!.. అమరుల త్యాగం!.. కేసీఆర్ దీక్ష!.. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలను పరిశీలిస్తే వెల్లడయ్యే నిజమిదే. 60 ఏండ్లుగా అడుగడుగునా కాంగ్రెస్ ఎలా వంచించిందో తెలంగాణలో చిన్న పిల్లోడిని అడిగినా చెప్తారు. సుదీర్ఘ స్వరాష్ట్ర పోరాటం.. కేసీఆర్ లిఖించిన ఉద్యమ వ్యూహం ఫలితమే తెలంగాణ రాష్ట్రం. ఢిల్లీ దయాభిక్షతో రాష్ట్రం ఇచ్చిందని ఎవరైనా అంటే.. అది అలుపెరగని ఈ నేల పోరాటాన్ని అవమానించడమే. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరుల త్యాగాలను పలుచన చేయడమే. ఊరూవాడా కదిలించిన ఉద్యమస్ఫూర్తిని దారుణంగా దెబ్బతీయడమే. సబ్బండ వర్ణాల సామూహిక రణగీతికను చులకనచేయడమే.

**ఢిల్లీ దిగిరాలేదు. ఉద్యమం కిందికి దింపింది. వంచక కాంగ్రెస్ మెడలు వంచిన శక్తి మాత్రం ముమ్మాటికీ కేసీఆర్.**

## నవంబర్ 29 లేకుండా డిసెంబర్ 9 ఉందా?

## డిసెంబర్ 9 లేకుండా జూన్ 2 ఉండేదా?

- డిసెంబర్ 9న రాష్ట్ర ప్రకటన.. తర్వాత యూటర్న్
- ఇచ్చిన తెలంగాణను వెనక్కి తీసుకున్న కాంగ్రెస్
- ఢిల్లీ పెద్దల దోఖాపై భగ్గుమన్న తెలంగాణ ప్రజలు
- ఊరూరా ఉద్యమ క్షేత్రాలు.. అమరుల త్యాగాలు..
- 'ఔర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా' అని రణగర్జన
- ఢిల్లీ మెడలు వంచి స్వరాష్ట్రం సాధించుకున్న జనం



హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): ఆరు దశాబ్దాల కాంగ్రెస్ మోసం... వందలాది మంది అమర వీరుల త్యాగం... కేసీఆర్ దీక్షాఫలం... ఇదీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ఉన్న నేపథ్యం. సుదీర్ఘ ఉద్యమాల ఫలితంగానే స్వరాష్ట్ర కల సాకారమైంది. కానీ, తెలంగాణ భౌగోళిక, సాంస్కృతిక పోరాట ఆనవాళ్లు లేని నోళ్లు.. నేడు కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చెరిపేస్తామని ప్రతినబూనుతున్న సందర్భంలో నాటి పరిణామాలను నెమరువేసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నది. ఇది నిజం. డిసెంబర్ 9 ముమ్మాటికీ తెలంగాణ విజయ్ దివస్. ఆ విజయం వెనుక 2009 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రకటన › 2వ పేజీలో

**నవంబర్ 29:** ఆమరణ దీక్షకు బయల్దేరిన కేసీఆర్‌ను అడ్డుకొని ఖమ్మం తరలించిన పోలీసులు. జైల్లోనే దీక్షకు సిద్ధం. శ్రీకాంతాచారి ఆత్మహత్యాయత్నం

**నవంబర్ 30:** అంటుకున్న అగ్గి.. తెలంగాణ బంద్.

**డిసెంబర్ 1:** బలవంతంగా సెలైన్ ఎక్కించే యత్నం. కేసీఆర్ నిరాకరణ. కానిస్టేబుల్ కిష్టయ్య ఆత్మార్పణ.

**డిసెంబర్ 2:** అగ్నిగుండమైన తెలంగాణ

**డిసెంబర్ 3:** నిమ్స్‌కు కేసీఆర్ తరలింపు. కాంగ్రెస్, టీడీపీ నేతల దిష్టిబొమ్మల దహనం

**డిసెంబర్ 4:** మంత్రుల ఇండ్ల ముట్టడి.


**డిసెంబర్ 5:** 48 గంటల తెలంగాణ బంద్,

**డిసెంబర్ 6:** కేసీఆర్‌ను పరామర్శించిన సీఎం, మంత్రులు. పార్లమెంట్‌లో బిల్లు పెడితేనే దీక్ష విరమిస్తానని స్పష్టీకరణ

**డిసెంబర్ 7:** కొనసాగిన విద్యార్థుల బలవన్మరణాలు

**డిసెంబర్ 8:** ఢిల్లీకి సీఎం.. తెలంగాణ జిల్లాలకు 23వేల మందితో కేంద్రబలగాలు

**డిసెంబర్ 9:** దద్దరిల్లిన ఢిల్లీ. కేసీఆర్‌తో మాట్లాడిన చిదంబరం. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రకటన.. దీక్ష విరమించిన కేసీఆర్




తెలంగాణభవన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో.. కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జిషీట్‌ను ప్రకటిస్తున్న బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

# పాలన కాదిది.. ప్రజాపీడన!

కాంగ్రెస్ చీటింగ్‌పై బీఆర్ఎస్ చార్జిషీట్

**విజయోత్సవాలు కావివి.. వంచనోత్సవాలు: హరీశ్**

- ఏడాది పాలనలో ప్రజాస్వామ్య హననం
- ఇరిగేషన్‌ను ఇరిటేషన్‌గా మార్చిన కాంగ్రెస్
- సంక్షోభంలో సంక్షేమం.. కష్టాల్లో రైతాంగం
- నిరుద్యోగులపై నిర్బంధం.. ఉద్యోగులకు మోసం
- మీడియాపై ఆంక్షలు.. సోషల్ మీడియాపై కేసులు
- బుల్డోజర్లతో కూల్చివేతలు.. లైబ్రరీల్లో లాఠీచార్జీలు
- హైడ్రా పేరుతో నిరుపేదల బతుకులు ఆగమాగం
- కాంగ్రెస్ సర్కారుపై మాజీ మంత్రి హరీశ్ ఫైర్

### ఏడాదిగా.. దగా దగా! › 6

- కాంగ్రెస్ పాలన చూస్తే.. ఏమున్నది గర్వకారణం..?
- సంవత్సర పాలన సమస్తం.. ప్రజాపీడన పరాయణత్వం
- బడి పిల్లల నుంచి అవ్వాతాతల వరకు రోడ్డెక్కిన జనం
- ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం
- కాంగ్రెస్ ఏడాది పాలనపై 18 పేజీల చార్జిషీట్ విడుదల

*రాష్ట్రంలో భావప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లింది. నిరసన తెలిపే హక్కు పోయి నిరంకుశమే రాజ్యమేలింది. హైడ్రా కూల్చివేతలతో పేదల బతుకులను ఛిద్రం చేసి, మూటల కోసం మూసీ ప్రక్షాళన చేపట్టి, లగచర్ల గిరిజనులపై థర్డ్ డిగ్రీలు ప్రయోగించి, రైతుబంధుకు రాంరాం చెప్పి, బోనస్‌ను బోగస్ చేసి, సాగును సంక్షోభంలోకి నెట్టి, వృద్ధుల పింఛన్లకు ఎగనామం పెట్టి, పోలీసులతోనే పోలీసుల కుటుంబాలను కొట్టించిన ఘనుడు రేవంత్‌రెడ్డి. -హరీశ్‌రావు*

హైదరాబాద్, డిసెంబర్ 8(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలకు కన్నీళ్లు, ప్రజాస్వామ్య హననం తప్ప సాధించినది ఏమీలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత లేదని, ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని గొప్పలు చెప్పి హక్కుల హననానికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఏడాది పాలనలో సమస్త ప్రజాపీడన పరాయణత్వం తప్ప మరేమీ లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం మాజీ మంత్రులు, పార్టీ ముఖ్యనేతలతో కలిసి కాంగ్రెస్ పాలనపై 'ఏడాది పాలన–ఎడతెగని వంచన' పేరిట హరీశ్‌రావు చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ సందర్భాల్లో మాట్లాడిన వీడియోలు చూపుతూ పంచ్‌లు, సెటైర్లతో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని, నిరసన తెలిపే హక్కు పోయి నిరంకుశమే మిగిలిందని › 6వ పేజీలో

# రాజీనామా చేద్దాం..దా!

## ప్రజావ్యతిరేకత ఉన్నదో లేదో తేల్చుకుందాం.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



బీఆర్ఎస్ మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతిరాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, గంగుల, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- కొడంగల్ నుంచి మళ్లీ గెలిచేంత దమ్ముందా?
- కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది బీఆర్ఎస్
- ఎమ్మెల్యేలను గెలిపించుకునే సత్తా నీకున్నదా?
- అల్లుడు, సోదరులు, బావమరిది కోసమే తపన
- రేవంత్ బూతులు వినడానికి కేసీఆర్ రావాల్నా?
- ఆరు కాదు.. అర గ్యారెంటీ కూడా అమలవ్వలేదు
- ఓ చానల్ ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

*నువ్వు కొడంగల్‌లో రాజీనామా చెయ్.. నేను సిరిసిల్లలో రాజీనామా చేస్తా.. ఇద్దరం తేల్చుకుందాం.. పదవికి రాజీనామా చేసి కొడంగల్ నుంచి తిరిగి గెలిచే సత్తా ఉన్నదా? ఏడాది పాలన బాగున్నదని అనుకుంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో దమ్ముంటే రాజీనామా చేయించు.. ఉప ఎన్నికల్లో ప్రజలు ఎటువైపు ఉన్నారో తేల్చుకుందాం.-కేటీఆర్*

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): ఇద్దరం రాజీనామా చేద్దామా? ఎవరిపై ప్రజావ్యతిరేకత ఉన్నదో తేల్చుకుందామా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు సవాల్ విసిరారు. ఏడాదిలోనే ఇంత తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదని ఎద్దేవా చేశారు. అడ్డగోలు హామీలిచ్చి ప్రజలతో తిట్లు పడుతున్నారని వివరించారు. అదానీ, అల్లుడు, సోదరులు, బావమరిది బాగు కోసమే రేవంత్‌రెడ్డి తపన పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఒక టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణతల్లి విగ్రహం రూపురేఖలు మార్చడంపై ఘాటుగా స్పందించారు. 'ఆలిని మార్చిన వారిని చూశాం కానీ, తల్లిని మార్చినవారిని ఇప్పుడే చూస్తున్నాం. తల్లిని పేదరాలిగా చూడాలని కోరుకునే దిక్కుమాలిన సంస్కృతి కాంగ్రెస్ నేతలది. భరతమాత, తెలుగుతల్లి, కన్నడమాత.. రాచరిక పోకడలకు నిదర్శనమా? వాళ్లు పెడుతున్నది కాంగ్రెస్ తల్లిని. ఢిల్లీ తల్లిని. 70 ఏండ్ల కిందనే తెలంగాణతల్లి గురించి కవులు రావెల వెంకటరామారావు, దాశరథి కవితలు రాశారు. ఉద్యమం నుంచి పుట్టింది తెలంగాణతల్లి రూపం. ధనిక రాష్ట్రంలో తెలంగాణ తల్లిని పేదరాలుగా ఉండాలని అనుకోవడం మూర్ఖత్వం. సెంటిమెంట్‌ను మేం తీసుకురావట్లేదు. ప్రతి పొరుడిలో తెలంగాణ సెంటిమెంట్ ఎప్పటికీ ఉంటుంది. కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడితే వెళ్లే సమయం లేదు. పోవాల్సిన అవసరం లేదు. మేడ్చల్‌లో తెలంగాణతల్లిని ఆవిష్కరిస్తున్నాం' అని కేటీఆర్ స్పష్టంచేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ నాయకులను ఎదుర్కోవడానికి కేసీఆర్ అంతటి గొప్ప నాయకులు అవసరం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి తాము చాలని చెప్పారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్ నేతలు సరితూగరని అన్నారు. రేవంత్ › 5వ పేజీలో

# అసెంబ్లీలో నిలదీస్తం

## ప్రజా సమస్యలపై గళమెత్తుతాం

- దుర్భర పరిస్థితుల్లో రాష్ట్ర వ్యవసాయరంగం
- రైతులకిచ్చిన హామీలను సర్కారు నెరవేర్చలేదు
- బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో అన్ని అంశాలపై అధినేత కేసీఆర్ మాకు దిశానిర్దేశం చేశారు
- శాసనసభలో ప్రజావాణిని బలంగా వినిపిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

*రుణమాఫీ అరకొరగా చేశారు. రైతుభరోసా రాలేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరిగ్గా నడవడం లేదు. బోనస్ ఇవ్వకుండా రైతులను దగా చేశారు. ఏం సాధించారని విజయోత్సవాలు చేస్తున్నారు? విజయోత్సవాల పేరిట రైతులను అవమానిస్తున్నారు. రైతుల గొంతుకగా అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం.*
*-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): ప్రజా సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తుతామని, ప్రభుత్వాన్ని అన్ని అంశాల్లో నిలదీస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు స్పష్టంచేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో ప్రజల గొంతుకగా ప్రజావాణిని బలంగా వినిపిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా వ్యవసాయరంగానికి చేస్తున్న అన్యాయాలపై నిలదీస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తి కొట్లాడాలని పార్టీ అధినేత కేసీఆర్ తమకు దిశానిర్దేశం చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో అన్ని అంశాలపై మూడు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించామని పేర్కొన్నారు. ఎర్రవెల్లిలోని నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్ › 5వ పేజీలో



రాష్ట్రంలో గురుకులాల్లో దిగజారిన పరిస్థితులపై రూపొందించిన నివేదికను బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆదివారం అందజేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలోని ఫైవ్‌మెన్ కమిటీ

# గురుకులాలపై కేసీఆర్‌కు నివేదిక

**9 రోజులు పరిశీలించిన బీఆర్ఎస్వీ .. 'గురుకుల బాట' రిపోర్టు అందజేసిన ఫైవ్‌మెన్ కమిటీ**

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): గురుకులాల్లో నెలకొన్న అధ్వాన పరిస్థితుల తుది నివేదికను బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్‌రావుకు ఫైవ్‌మెన్ కమిటీ ఆదివారం అందజేసింది. గురుకులాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఫుడ్‌పాయిజన్ కేసులు, విద్యార్థుల ఆత్మహత్యలు తదితర అంశాలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్వీ నాయకులు 'గురుకుల బాట' చేపట్టిన విషయం తెలిసిందే. ఫైవ్‌మన్ కమిటీ చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో తొమ్మిది రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలను సందర్శించారు. సంక్షేమ, వసతిగృహాల్లోని పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా అంశాలపై కమిటీ సభ్యులు ప్రత్యేకంగా › 6వ పేజీలో

# అంగన్‌వాడీ కేంద్రాలకు ఆయిల్‌ఫెడ్ సరుకులు బంద్?

- కాంగ్రెస్ కార్యకర్తకు కట్టబెట్టేందుకు సర్కారు యోచన
- పావులు కదుపుతున్న ఓ ప్రైవేటు సంస్థ ప్రతినిధులు
- ఇప్పటికే ఓ మంత్రితో చర్చలు... 'మాటామంతి' పూర్తి
- ఐదు రకాల సరుకులను సరఫరా చేస్తున్న ఆయిల్‌ఫెడ్
- ప్రస్తుతం నాణ్యత సరిగాలేదంటూ నిందలువేసే యత్నం
- ఆయిల్‌ఫెడ్‌ను పక్కకునెట్టి.. 'చే'జిక్కించుకునే కుతంత్రం



హైదరాబాద్, డిసెంబర్ 8(నమస్తే తెలంగాణ): అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకుల సరఫరాకు సంబంధించి ప్రభుత్వరంగ సంస్థ ఆయిల్‌ఫెడ్‌ను పక్కనపెట్టి ప్రైవేటుకు పట్టం కట్టబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలిసింది. ఇందుకు సంబంధించి ఓ ప్రైవేటు సంస్థ ప్రతినిధులు పావులు కదుపుతున్నట్టుగా తెలిసింది. ఆయిల్‌ఫెడ్ స్థానంలో నల్లగొండకు చెందిన ఓ కాంగ్రెస్ కార్యకర్తకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే ఓ మంత్రితో చర్చలు పూర్తికాగా 'ఒప్పందం' కూడా జరిగినట్లుగా తెలిసింది. ఇది తమకు అప్పగిస్తే అన్ని విధాల › 12వ పేజీలో



# ప్రారంభోత్సవాలు చేస్తరు బిల్లులు ఇవ్వరా?

- అసెంబ్లీ సమావేశాల్లోనే స్పష్టత ఇవ్వండి
- 27న అమరవీరుల స్థూపం వద్ద నిరవధిక దీక్ష చేస్తాం
- అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశాం › 12
- తాజా మాజీ సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు కరుణాకర్

# మళ్లీ వీఆర్వో వ్యవస్థ

- పాత వీఆర్వోలు, వీఆర్ఏల సర్దుబాటు › 8
- గ్రామ రెవెన్యూ అధికారులుగా పునరుద్ధరణ
- 4.68 లక్షల 'భూ' దరఖాస్తులు పరిష్కరించాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి